# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.07.11.2024.

## సెల్ ఫోన్స్ స్నాచింగ్ కేసులలో ముద్దాయిలు అరెస్ట్

ఎన్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలిస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ శ్రీ కే.తిరుమలేశ్వర రెడ్డి గారు ఐ.పి.ఎస్.,, క్రైమ్ ఏడీసీపీ శ్రీ ఎం.రాజారావు గారి పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు మరియు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో మాచవరం, సత్యనారాయణ పురం మరియు అజిత్ సింగ్ నగర్ ఏరియాలలో ముగ్గురు యువకులు బైక్ పై స్పీడ్ గా వెళుతూ సెల్ ఫోన్లను లాక్కొని వెళ్లిపోతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల వారు కేసులు నమోదు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో సి. సి. ఎస్. పోలీస్ వారు సదరు నేరాలపై సాంకేతిక ఆధారాల సహాయంతో ధర్యాప్తు ప్రారంభించి ధర్యాప్తులో భాగంగా నార్త్ సిసిఎస్ బృందానికి రాబడిన సమాచారం మేరకు ది 07-11-2024 తేదీన గుణదల సెంటర్ వద్ద అనుమానంగా తిరుగుతున్న ముగ్గురు యువకులను సి.సి.ఎస్. నార్త్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. శ్రీనివాసరావు గారు వారి సిబ్బంది తో కలిసి అదుపులోకి తీసుకొని విచారించగా వారిలో గుడివాడకు చెందిన చప్పిడి రాహుల్ బాబు (19 సం.), మిగిలిన ఇద్దరు జువైనల్స్ గా గుర్తించడం జరిగింది. ఈ ముగ్గురు వ్యసనాలకు అలవాటు పడి వారి ఖర్చులకు ఎలాగైనా సులువుగా మార్గం లో డబ్బు సంపాదించాలని అనుకోని ఒంటరి మహిళను గమనించి వారి చేతులలోని లాక్కొని వెళ్ళిపోయి అమ్ముకొని జల్సాలు చేద్దాము అనుకున్నారు.

సదరు ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై తిరుగుతూ ది. 05.11.2024 న మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కరెన్సీ నగర్ బస్ స్టాప్ వద్ద ఉన్న మహిళా వద్ద సెల్ ఫోన్ లాక్కొని వెళ్ళిపోయారు. అదే రోజు కేదారేశ్వర పేట మరియు శారదా కళాశాల బస్ స్టాప్ లలో ఒంటరిగా ఉన్న వారి వద్ద నుండి సెల్ ఫోన్స్ లాక్కొని వెళ్లిపోయారు.

ఈ నేపథ్యంలో ఈ రోజు గుణదల సెంటర్ వద్ద సి. సి. ఎస్. మరియు మాచవరం వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ముగురిని అదుపులోనికి తీసుకుని విచారించి నిందితుల వద్ద నుండి సుమారు 02 లక్షల విలువైన మూడు సెల్ ఫోన్లు మరియు స్నాచింగ్ లకు ఉపయోగించిన ఆర్. వన్ 5 బైకును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. జువైనల్స్ లను జువైనల్ హోంకు తరలించడం జరిగింది.

@@@